# విశాల భారతి

09-12-2025

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 339






*'తెలంగాణ రైజింగ్ తిరుగులేనిది.. అందరూ రైజింగ్‌లో భాగస్వాములు కావాలి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మక తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభ ప్లీనరీలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాతలను ఆదర్శంగా తీసుకొని, నిపుణులు, ప్రజల అభిప్రాయాలను క్రోడీకరించి తెలంగాణ రైజింగ్–2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని చెప్పుకొచ్చారు.*

# తెలంగాణ అన్‌స్టాపబుల్

*'తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014లో సోనియా గాంధీ,నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ కలను సాధించుకున్నాం. దేశంలో ఒక కొత్త యువ రాష్ట్రంగా అవతరించింది. అలాంటి తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత ఇప్పుడు దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు ప్రారంభించాం. దేశంలో తెలంగాణ యువ రాష్ట్రం. ఈ రాష్ట్రం ఎంతో పెట్టుబడులకు సానుకూల వాతావరణం, ఎన్నో అవకాశాలున్నాయి'అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.*

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ప్రారంభం

**రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం కీలకమన్న గవర్నర్**

**భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించిన సీఎం రేవంత్ రెడ్డి**

**సమ్మిట్‌లో పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు**

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను నిపుణుల సహకారంతో సిద్ధం చేశాము**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యం**

**రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్లు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా... 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకోసం వ్యూహాత్మకంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్లుగా విభజించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.'కష్టమైతే వెంటనే చేస్తాం, అసాధ్యమైతే కొంత గడువు తీసుకొనైనా సాధించి తీరుతాం'అనే ధోరణితో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.'తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్.. కమ్ అండ్ జాయిన్ ద రైజ్'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

'దేశానికి స్వాతంత్రం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకుని ఉత్సవాలు చేసుకునే 2047 నాటికి యువ రాష్ట్రమైన తెలంగాణ ఏం సాధించగలదని నిపుణులతో ఆలోచన చేసినప్పుడు తెలంగాణ రైజింగ్ 2047 ఆలోచనలకు బీజం పడింది. భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్ణయించుకుని సాధించాలని సంకల్పించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో దేవుళ్ల ఆశీర్వాదం తీసుకోవడం, ప్రజల మద్దతు, సహకారం కోరడం మా సంప్రదాయం'అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.'తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించుకున్న విజన్ లక్ష్యాల సాధన కోసం రాష్ట్రాన్ని సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. అన్న మూడు ప్రాంతాలుగా విభజన చేశాం. ఈ మూడు ప్రాంతాల్లో స్పష్టమైన విధానాలతో దేశంలోనే తెలంగాణను మొట్ట స్థానంలో నిలపాలన్న లక్ష్యాలను నిర్దేశించాం. వాటినే క్యూర్, ప్యూర్, రేర్ అన్న మూడు ప్రత్యేక మండళ్లుగా విభజన చేశాం'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

'ఈ లక్ష్యాల రూపకల్పనలో ప్రజల నుంచి అభిప్రాయాలను కోరాం. వారి అంచనాలు, ఆలోచనలు, కలలను మాతో పంచుకున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణులతో సంప్రదింపులు జరిపి వారి సహాయ, సహకారాలను తీసుకున్నాం. తెలంగాణ రైజింగ్ దార్శనికతను రూపొందించడంలో సహాయ పడినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు'అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ రకంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా బృహత్తరమైన సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన మేధావులు, నిపుణులు ఇందులో పాలుపంచుకోవడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**మిగతా 3లో..**

## పసివాళ్ల పాలిట కాల యముడు

- హైదరాబాద్‌లో పసివారికి ఏ మాత్రం భద్రత ఉండటం లేదు
- బయటకు వేస్తే చాలు గద్దలా తన్నుకుపోతున్నాయి వీధి కుక్కలు
- చిన్నారులను చీల్చి చెండాడుతున్నాయి
- దృశ్యాలను సీసీ కెమెరాలో చూసిన వారికి ఒళ్ళు జలదరిస్తోంది
- జంతు ప్రేమికులు అయితే కుక్కల పట్ల జాలి చూపిస్తున్నారు
- కానీ చిన్నిరుల పట్ల కాల యముడిగా మారుతున్న వీధి కుక్కల
- జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 4లక్షల వీధి కుక్కలు

02

## రైజింగ్ అమేజింగ్.. ఒక్కరోజే పెట్టుబడుల హోరు

- రాష్ట్ర ఖ్యాతిని చాటేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది
- సమ్మిట్ రెండు రోజుల పాటు జరగనుంది
- దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు
- అంచనాలకు మించి ప్రభుత్వం ఎంవోయులు
- ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేలా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ,

**మిగతా 2లో..**



## మల్లారెడ్డి వేల ఎకరాలు కబ్జా పెట్టిండు

- మల్లారెడ్డిపై కవిత సంచలన ఆరోపణలు చేశారు
- వేల ఎకరాలు కబ్జా చేశారని కవిత ఆరోపించారు
- మేడ్చల్‌లో ప్రజలు బాగుపడింది లేదని విమర్శించారు

03

## హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది
- ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు
- హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం
- తెలంగాణ ఏర్పడిన 2014లోనే మోదీ ప్రధాని అయ్యారు
- అప్పటి నుంచి శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది
- హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో పోటీ పడాలి




02

## రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్ బాల్ ఆడతారు..!

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది
- హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు
- 420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశారన్నారు
- కల్యాణలక్ష్మికి ఇవ్వాల్సిన రూ.980 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి
- రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు
- ప్రజా భవన్‌ను విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు
- బిల్డప్ బాబాయ్ ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్‌లో పాల్గొన్నారు



02



03

## నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలు

- తెలంగాణలో ఘనంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు
- ఈ క్రమంలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించనున్నారు
- రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది
- సీఎం రేవంత్ తెలంగాణ తల్లి విగ్రహాన్నిఆవిష్కరించినున్నారు

## గేయానికి గాయం..!

భారత జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది

ఈ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ చేపట్టారు

చర్చ పార్లమెంటులో ఒక పెద్ద ఘర్షణకు దారితీసింది

లోక్‌సభలో ప్రధాని మోదీ ఆ చర్చను ప్రారంభించారు

కొన్ని చరణాలను కాంగ్రెస్ తొలగించిందని మోదీ ఆరోపించారు

ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది

ఇదంతా బెంగాల్ ఎన్నికల కోసమేనని ప్రియాంక గాంధీ అన్నారు

జాతీయ గేయంపై చర్చించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు





**విశాలభారతి, నేషనల్:** భారత జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాల సందర్భంగా పార్లమెంట్‌లో ఈరోజు (డిసెంబర్ 8) ప్రత్యేక చర్చ చేపట్టారు. లోక్‌సభలో సోమవారం ప్రధాని మోదీ ఆ చర్చను ప్రారంభించారు. మొత్తంగా ఈ చర్చ కోసం లోక్‌సభలో 10 గంటల సమయాన్ని కేటాయించారు. అలాగే రాజ్యసభలో మంగళవారం వందమాతరం గేయంపై చర్చ జరపనుండగా... అక్కడ కూడా 10 గంటల సమయం కేటాయించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల నుంచి కీలక నాయకులు పాల్గొననున్నారు.బీజేపీ నుంచి ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు చర్చలో పాల్గొనను న్నారు. కాంగ్రెస్ నుంచి ప్రియాంక

**మిగతా 2లో..**

# గేయానికి గాయం..!

(మొదటిపేజీ తరువాయి)

గాంధీ వాద్రా, గౌరవ్ గొగోయ్ మాట్లాడనున్నారు. ఈ చర్చలో ఈ చర్చ సందర్భంగా వందేమాతరం గేయంకు సంబంధించిన అనేక ముఖ్యమైన, అంతగా తెలియని అంశాలను దేశం ముందుకు తెస్తామని బీజేపీ తెలిపింది.అయితే వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్ వేదికగా చర్చ జరుగుతుండగా... దీని వెనక రాజకీయాలు, సాంస్కృతిక జాతీయవాదం వంటి అంశాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి పార్లమెంటు ఒక పెద్ద ఘర్షణ వాతావరణంకు దారి తీసింది. 1937లో వందేమాతరంలోని కొన్ని చరణాలను కాంగ్రెస్ తొలగించిందని.. ఆ నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందని, అది నేటికీ దేశాన్ని సవాలు చేస్తోందని ప్రధాని మోదీ ఇటీవల ఆరోపించారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయంలో వాస్తవానికి అనేక చరణాలు ఉన్నప్పటికీ, మొదటి రెండు చరణాలను మాత్రమే జాతీయ గేయంగా స్వీకరించారనేది బీజేపీ వాదన. అయితే బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. వందేమాతరం గేయాన్ని రెండు చరణాలకే పరిమితం చేయాలనే అభిప్రాయానికి రవీంద్రనాథ్ ఠాగూర్ మద్దతు ఇచ్చారని కాంగ్రెస్ చెప్పింది. మిగిలిన చరణాలు అర్థం చేసుకోవడానికి కష్టంగా ఉండటం, ముస్లిం వర్గాల నుంచి అభ్యంతరాలు రావడంతోనే జవహర్‌లాల్ నెహ్రూ ఈ అభిప్రాయాన్ని అంగీకరించారని చెప్పుకొచ్చింది. ఇది సమ్మిళితత్వానికే తప్ప విభజనకు కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

పార్లమెంట్‌లో ''వందేమాతరం'' గేయంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్‌ను ఇరుకునపెట్టాలని బీజేపీ



భావిస్తుంది. ఈ చర్చలో కాంగ్రెస్ విభజన విధానం బయటకు వస్తోందని ఆరోపిస్తుంది. ఈ చర్చలో జవహర్‌లాల్ నెహ్రూ నిజమైన వైఖరి బయటపడుతుందని బీజేపీ నేత సంబిత్ పాత్ర ఆదివారం అన్నారు. ఛటర్జీ రాసిన ఆనందమఠంతో ఈ పాటకు ఉన్న సంబంధం ముస్లింలను "చికాకు" కలిగిస్తుందని నెహ్రూ విశ్వసించారని... పాటలోని కొన్ని భాగాలను అనుసరించడం కష్టమని ఆయన వ్యక్తిగతంగా భావించారని సూచించే చారిత్రక అంశాలను ప్రస్తావించారు.

ప్రస్తుతం వందేమాతర గేయంపై పార్లమెంట్‌లో చర్చ అనేది... చరిత్రకు మించి, రాజకీయంగా విమర్శలు, ప్రతివిమర్శలకు దారితీసే అవకాశం ఉంది. వందేమాతరం గేయాన్ని రచించింది బంకించంద్ర ఛటర్జీ అయితే... నేతాజీ సుభాష్‌చంద్రబోస్ దానిని బలంగా ఆమోదించడం వంటి అంశాలను బీజేపీ ప్రస్తావించనుందని భావిస్తున్నారు. తద్వారా వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో. బెంగాలీ సాంస్కృతిక గౌరవానికి తాము రక్షకులమ



ని చెప్పుకుంటున్న తృణమూల్ కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలని బీజేపీ యోచిస్తోంది.

స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర పరిమితమని.. ప్రస్తుత సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బీజేపీ సాంస్కృతిక అంశాలను వాడుకుంటోందని కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు ఎదురుదాడి చేసే అవకాశం ఉంది.

చారిత్రాత్మకంగా ముస్లిం లీగ్ వందేమాతరంలో హిందూ మతపరమైన చిత్రాలు, దేవతల ప్రస్తావనలు స్పష్టంగా ఉండటం వల్ల దానిని తీవ్రంగా వ్యతిరేకించింది. అందుకే కాంగ్రెస్ మొదటి రెండు చరణాలను మాత్రమే స్వీకరించాలని నిర్ణయించిందనేది మోదీ ఆరోపణగా ఉంది. వాదనలను బీజేపీ బలంగా వినిపించే అవకాశం ఉంది. ఠాగూర్ సలహా మేరకు తాము నడుచుకున్నామని కాంగ్రెస్ చెబుతున్నప్పటికీ... అనేక ముస్లిం గ్రూపులు నేటికీ ఈ గేయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మొత్తంగా, వందేమాతరం అనేది పార్టీ రాజకీయాలకు అతీతమైన ఒక నాగరికతా వారసత్వం. 150 ఏళ్ల నాటి ఈ చర్చను పునరుద్ధరించడం ద్వారా సాంస్కృతిక జాతీయవాదాన్ని ముందుకు బీజేపీ భావిస్తోంది. 1937 నాటి కాంగ్రెస్ నిర్ణయం అనవసరమైన సర్దుబాటు అని, అది "బుజ్జగింపు" రాజకీయాలకు అద్దం పడుతుందని బీజేపీ వాదిస్తోంది. ఈ పరిణామాలతో కాంగ్రెస్ కొంత ఆత్మరక్షణలో పడిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకే బీజేపీ ఆరోపణలను బలంగా తిప్పికొట్టాలని హస్తం పార్టీ నిర్ణయించింది. వందేమాతరాన్ని మొదట ప్రజల్లోకి తీసుకెళ్లింది, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక సమయాల్లో ఆలపించింది తామేనని కాంగ్రెస్ వాదిస్తోంది. జాతీయ ఉద్యమ ఐక్యతను కాపాడటానికే 1937లో ఆ నిర్ణయం తీసుకున్నామని, దేశాన్ని విభజించడానికి కాదని కాంగ్రెస్ స్పష్టం చేస్తోంది.

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బలవంతంగా వందే మాతరంపై చర్చను తీసుకొచ్చిందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆరోపించారు. వందేమాతరం గేయంపై చర్చలో పాల్గొన్న ఆమె జాతీయ గేయంపై చర్చించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన, దేశం కోసం త్యాగాలు చేసిన సమరయోధులపై కొత్త ఆరోపణలు చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు. జాతీయ గేయంపైనా రాజకీయాలు చేయటం సరికాదని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ ఎన్నోసార్లు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. వర్తమానం, భవిష్యత్తు గురించి చెప్పుకునేందుకు ఏమీ లేక నరేంద్ర మోదీ గతాన్ని తవ్వుతున్నారని దుయ్యబట్టారు. ఉపాధి, ఉద్యోగాలు లేక యువత నిరాశలో ఉన్నారని ప్రియాంక తెలిపారు.

## రైజింగ్ అమేజింగ్.. ఒక్కరోజే పెట్టుబడుల హోరు

(మొదటిపేజీ తరువాయి)

విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. మంగళవారం సమ్మిట్ కోసం ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమ్మిట్‌లో అంచనాకు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వంకుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీ లో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రేపు ఐటీ , వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. ఇవాళ (సోమవారం) జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా. ఈ రైజింగ్ సమిట్ వేదికగా తెలంగాణలో భారీ పెట్టుబడులు ప్రకటించింది ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ. ఈ మేరకు ఈ కంపెనీ డైరెక్టర్ ఎరిక్.. వచ్చే పదేళ్లలో రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటన చేశారు. భారత్ ఫ్యూచర్




సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు తాముము సిద్ధంగా ఉన్నామని ఎరిక్ వెల్లడించారు. ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్‌లో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన డోనాల్డ్ ట్రంప్ రివోకబుల్ ట్రస్ట్‌కు 52 శాతం వాటా ఉంది. ఈ ట్రస్ట్ కింద మరిన్ని కంపెనీలు ఉన్నాయి. ఫ్లోరిడా లోని సరసోటా కేంద్రంగా ఈ కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ తరచూ పోస్టులు చేసే ట్రూత్ సోషల్‌ను కూడా ఈ కంపెనీ నిర్వహిస్తోంది. కాగా, హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. సిటీలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టాలని చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ సదస్సులో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ కూడా భారీ ప్రకటన చేశారు. రూ. 25 వేల కోట్ల పెట్టుబడితో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 4 వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు.

## హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది
- ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు
- హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం
- తెలంగాణ ఏర్పడిన 2014లోనే మోదీ ప్రధాని అయ్యారు
- అప్పటి నుంచి శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది
- హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో పోటీ పడాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి అనేక విషయాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయి. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోంది. హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని ఆయన అన్నారు.

ఐటీ హబ్‌గా, ఇన్నోవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందా



లని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల కీలక సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్‌ను, టాలెంట్‌ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.

2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013 14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు.

2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ప్లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని ముగించారు.

## రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్ బాల్ ఆడతారు..!

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది
- హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు
- 420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశారన్నారు
- కల్యాణలక్ష్మికి ఇవ్వాల్సిన రూ.980 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి
- రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు
- ప్రజా భవన్‌ను విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు
- బిల్డప్ బాబాయ్ ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్‌లో పాల్గొన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎక్కడ చాన్స్ దొరికిన నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. దీంతో తెలంగాణలో రాజకీయాలు చలికాలంలో హీట్‌ను పెంచుతున్నాయి. తాజాగా.. మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ 420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందన్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పాలనపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టిందని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. అదే విధంగా..రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు. కనీసం ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. ఐటిఐకికి, ఐఐటీకి కి, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఫైర్ అయ్యారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడంటూ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ ఆసుపత్రులు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడని



ఎమ్మెల్యే హరీష్ రావు ఏకిపారేశారు. అదే విధంగా.. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారంటూ ఆరోపించారు.

పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు, మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు, సాయంత్రం గానా బజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయంటూ మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాకు చెందిన గౌడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చిందని, కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం అవ్వలేదంటూ హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడన్నారు. ఆతర్వాత.. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారని మరల వీళ్ళు కూడా పత్తా లేకుండా పోయారన్నారు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమందని హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఫుట్ బాల్ అంటే వేల కోట్ల వెస్ట్ చేస్తున్నాడని మండిపడ్డారు.

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు..తొలి రెండేళ్లలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు తీసుకొచ్చారన్నారు. 24 గంటలు అన్నిటికి కరెంటు అందించారన్నారు. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. మొదటి కాబినెట్ లోనే పింఛన్ని 1000కి పెంచారన్నారు. ఎన్నికలు హామీ ఇవ్వకపోయిన షాది ముబారక్, రేషన్ కోటాని పెంచారని, పారిశ్రామికలు కోసం టిఎస్ ఐ పాస్ తీసుకోచ్చారని హరీష్ రావు చెప్పారు. అదే విధంగా చేతగాని కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నారని హరీష్‌రావు ఆరోపణలు గుప్పించారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. మూటలు, వాటాలు, కమీషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని, నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరంటూ మండిపడ్డారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవంటూ రేవంత్ ను పై సెటైర్లు వేశారు. దీనిలో.. ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినావని, ఎవరి వాటా ఎంత? .. అంటూ మండిపడ్డారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం సీఎం రేవంత్ కు వెన్నతో పెట్టిన విద్య అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని, విస్తరి ఆకులారేవంత్ రెడ్డి ఎగిరెగిరి పడుతున్నాడని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రమైన ఆరోపణలు చేశారు.

## పసివాళ్ల పాలిట కాల యముడు

- హైదరాబాద్‌లో పసివారికి ఏ మాత్రం భద్రత ఉండటం లేదు
- బయటకు వేస్తే చాలు గద్దలా తన్నుకుపోతున్నాయి వీధి కుక్కలు
- చిన్నారులను చీల్చి చెండాడుతున్నాయి
- దృశ్యాలను సీసీ కెమెరాలో చూసిన వారికి ఒళ్ళు జలదరిస్తోంది
- జంతు ప్రేమికులు అయితే కుక్కల పట్ల జాలి చూపిస్తున్నారు
- కానీ చిన్నిరుల పట్ల కాల యముడిగా మారుతున్న వీధి కుక్కల
- జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 4లక్షల వీధి కుక్కలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇది అడవి కాదు, కానీ జనారణ్యం అని చెప్పుకోవాలేమో. ఇక్కడ బలహీనులు పసివారికి ఏ మాత్రం భద్రత ఉండటం లేదు అని అంటున్నారు. చిన్నారులు ఆడుకోవడానికి బయటకు వేస్తే చాలు గద్ద తన్నుకుని పోయినట్లుగా వీధి కుక్కలు కలబడుతున్నాయి. వారిని చీల్చి చెండాడుతున్నాయి. ఇక ఆ దయనీయ దృశ్యాలను సీసీ కెమెరాలో చూసిన వారికి ఒళ్ళు జలదరిస్తోంది. అయ్యో ఈ చిన్నారులు ఎక్కడ ఉన్నారు, వారిని అలా పీక్కు తింటున్నా చేసేది ఏమీ లేదా అని ప్రతీ వారిలో ఆలోచనలు అయితే కలుగుతున్నాయి.

చాలా మంది పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. జంతు ప్రేమికులు అయితే కుక్కల పట్ల జాలి చూపిస్తున్నారు కానీ పూటకొక విధంగా వీరంగం వేస్తూ చిన్నారులనే లక్ష్యంగా చేసుకుంటూ వారి పట్ల కాల యముడిగా మారుతున్న వీధి కుక్కల విషయంలో ఏమి చేయాలో పరిష్కారాలు మాత్రం ఎవరూ చెప్పడం లేదని అంటున్నారు. వీధి కుక్కలకు వ్యతిరేకంగా ఏదైనా నిర్ణయం వెలువడడమే ఆలస్యం చాలా మంది సెలబ్రిటీస్ వాటిని ఖండిస్తూ ట్వీట్లు చేస్తూంటారు. కానీ పసి కూనలను పగబట్టిగా కొరికి చంపుతున్న వీధి కుక్కల వీడియోల విషయంలో ఎందుకు రియాక్ట్ కావడం లేదన్న ప్రశ్నలు ఉన్నాయి. హైదరాబాద్ మహా నగరంలో రోజుకు ఒక రకంగా వీధి కుక్కల దాడులు జరుగుతున్నాయి. డిసెంబర్ నెల వచ్చి ఇంకా వారం కూడా కాలేదు, కానీ అపుడే కుక్క కాటుకు గురి అయిన బాధిత చిన్నారుల విషాద ఘటనలు వరసగా వెలుగు చూస్తున్నాయి. ఇక మొదట హిమాయత్ నగర్ మన్ సూరాబాద్ లోని శివశక్తి కాలనీలో ఒక ఎనిమిదేళ్ళ మూగ బాలుడి మీద వీధి కుక్కలు దాడి చేసి పాశవికంగా గాయాలు చేశాయి. ఆ ఘటన మరవక ముందే యూసఫ్ గూడాలో మరో ఘటన వెలుగు చూసింది. ఈ పిల్లవాడు చేసిన తప్పు వీధిలో ఆడుకోవడం. ఎక్కడ నుంచి వచ్చిందో ఒక కుక్క ఆ బాలుడి మీద పడి కిందకు తోసేసి మరీ నానా రకాలుగా హింసించింది. ఆ సమయంలో అదృష్టవశాత్తు ఎవరో ఒక వ్యక్తి ఇంట్లో నుంచి బయటకు వచ్చి చూడడం ఆ వెంటనే కుక్కను తరిమికొట్టడంతో ఆ బాలుడి ప్రాణాలు దక్కాయి. ఇది ఇపుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

పెద్ద ఎత్తున వీధి కుక్కలు పెరిగిపోతున్నాయి. అవి ఆహారం కోసమో లేక వికారంతో ఉండడం వల్లనో కోపంతో చేసే దాడులు అన్నీ ఇన్నీ కావు అని అంటున్నారు. దాంతో తమ కంటే చిన్నగా నిస్సహాయంగా కనిపించే వారి మీద అవి దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా పసి బిడ్డల మీదనే పడి వారిని కొరికి తీవ్ర గాయాల పాలు చేస్తున్నాయి. దీని మీద జీహెచ్ఎంసీ అధికారులు ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదని బాధిత జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే ఈ మధ్యనే సుప్రీం కోర్టు తీర్పు కూడా వెలువరించింది. వీధి కుక్కలు కనిపిస్తే షెల్టర్ లో వాటిని తరలించాలని కూడా అన్ని రాష్ట్రాలకు సూచించింది. అంతే కాదు పాఠశాలలు, పార్కులు జన సంచారం ఉండే చోట నుంచి వాటిని దూరంగా తరలించాలని ఆదేశించింది. ఈ విషయం మీద రాష్ట్రాలు ఏ విధంగా అమలు చేస్తాయో తెలియదు కానీ వీధి కుక్కలు మాత్రం రెచ్చిపోతూ ప్రతాపం చూపిస్తున్నాయి. బైకర్ల మీద కూడా వీధి కుక్కలు ఎటాక్ చేస్తున్న సంఘటనకు అనేకం జరుగుతున్నాయి. బైకర్లపై కుక్కలు చేసే దాడులు తీవ్రమైన సమస్యగా చూడాలని అంటున్నరు తరచుగా దూకుడుగా ఉండే కుక్కలు సైక్లిస్టులను బైకర్లను వెంబడించడం వల్ల వారు పడిపోవడం ప్రమాదాలకు గురి కావడం జరుగుతోంది. అలాగే వారిని కుక్కలు , కాటు వేయడంతో కూడా ప్రాణాపాయానికి గురి అవుతున్నారు. అలాగే తీవ్రమైన గాయాలతో కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తున్నాయని అంటున్నారు. వీటి మీద కూడా ఫోకస్ పెట్టాల్సి ఉందని అంటున్నారు. ఏది ఏమైనా వీధి కుక్కల విషయంలో అంతా కలసి సరైన నిర్ణయం తీసుకోవాలని బాధితులే కాదు సగటు ప్రజానీకం కోరుతున్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 4లక్షల వీధి కుక్కలున్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో 77 శాతం కుక్కలకు మాత్రమే స్టెరిలైజేషన్ చేస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కుక్కల నియంత్రణకు 'కంట్రోల్ ఆఫ్ స్ట్రే యానిమల్స్' హెడ్ పేరుతో ప్రతి ఏడాది నిధులు కేటాయిస్తున్నారు. స్టెరిలైజేషన్స్, వ్యాక్సినేషన్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఇతర జంతువుల సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఐదేండ్లలో రూ.40కోట్లపైనే ఖర్చు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా గతేడాది లెక్కలను పరిశీలిస్తే చార్మినార్ జోన్ పరిధిలో ఉన్న వీధి కుక్కలతో పోలిస్తే, శేరిలింగంపల్లి జోన్ పరిధిలో మూడో వంతు మాత్రమే ఉన్నప్పటికీ, స్టెరిలైజేషన్ వ్యాక్సినేషన్ కూడా సగమే జరిగినప్పటికీ ఖర్చు మాత్రం మూడు రెట్లు అధికంగా జరిగింది. జోన్ల మధ్య ఇంత తేడా ఉండడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నది.




# నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలు

- తెలంగాణలో ఘనంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు
- ఈ క్రమంలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించనున్నారు
- రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది
- సీఎం రేవంత్ తెలంగాణ తల్లి విగ్రహాన్నిఆవిష్కరించినున్నారు
- ప్రభుత్వం 12 అడుగుల ఎత్తైన విగ్రహాలను ఏర్పాటు చేసింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ప్రజాపాలనప్రజా విజయోత్సవాల్లో భాగంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటోంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని కలెక్టరేట్ సముదాయాలలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. వేడుకలు ముగిసిన వెంటనే ఫొటోలతో కూడిన నివేదికలను సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. డిసెంబర్ 9, 2024న రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత మిగిలిన జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. జూలై 2025లో ప్రభుత్వం అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో 12 అడుగుల ఎత్తైన తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మరుసటి నెలలో శిల్పకళ కోసం టెండర్లను ఆహ్వానించింది. అన్ని విగ్రహాలు ఇప్పుడు పూర్తయ్యాయి, దీంతో ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే కొన్ని జిల్లాలకు మాత్రం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నుంచి మినహాయింపు ఇచ్చారు. అందులో ములుగు, నారాయణపేట, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో ఈ కార్యక్రమం ఉండదు. ఎన్నికల కోడ్ లేదా ఇతర కారణాలతో ఈ మినహాయింపు ఇచ్చినట్టుగా తెలుస్తోంది. డిసెంబర్ 2023లో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పునఃరూపకల్పన చేసింది. ఆకుపచ్చ చీర ధరించి, సాంప్రదాయ ఆభరణాలు అలంకరించిన, మధ్య వయస్కురాలైన మహిళ డిజైన్ రూపొందించారు. ఈ విగ్రహంలో తెలంగాణ తల్లి వరి, మొక్కజొన్న పట్టుకున్నట్లుగా కనిపిస్తుంది. ప్రభుత్వం డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి దినోత్సవంగా కూడా ప్రకటించింది. దీనిని ఏటా జరుపుకోవాలని కూడా తెలిపింది. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం జనంలోకి తీసుకొచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. అయితే దీనిపై ప్రతిపక్షం నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అయినా రేవంత్ రెడ్డి సర్కార్ వెనక్కు తగ్గలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని అధికారికంగా గుర్తిస్తూ జీఓ నంబర్ 1946ను జారీ చేసింది.



ఈ క్రమంలోనే.. అసలు తెలంగాణ తల్లికి మొట్టమొదటగా ఎప్పుడు విగ్రహం పెట్టారు.. ఎక్కడ ఏర్పాటు చేశారు.. తొలి తెలంగాణ తల్లి విగ్రహం ఎలా ఉంది.. అసలు ఎవరు ఆవిష్కరించారన్న ఆసక్తికర చర్చ ఇప్పుడు తెరపైకి వచ్చింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జోరుగా ఉద్యమం సాగుతున్న రోజులవి. 2007లో మొట్టమొదటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజపేట మండలం బేగంపేటలో తొలి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు సుదగాని వెంకటేష్ ఆధ్వర్యంలో.. 2007 జనవరి 25న అప్పటి.. తల్లి తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు విజయశాంతి.. తొలి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత సమయంలో తెలంగాణ తల్లికి కొత్త రూపునిస్తూ.. తెలుగు తల్లి మాదిరిగానే కిరీటం, మెడలో ఆభరణాలతో పాటు కుడిచేతిలో బతుకమ్మను, ఎడమ చేతిలో మొక్కజొన్న, వరి గొలకలతో ప్రత్యేక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే.. తొలివిగ్రహం కంటే ఎక్కువగా.. రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన విగ్రహాన్నే ఏర్పాటు చేయటం గమనార్హం. కాగా.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొత్త విగ్రహం కూడా తొలి తెలంగాణ తల్లిని పోలి ఉండటం గమనార్హం. అయితే.. తొలి తెలంగాణ తల్లి విగ్రహంలో కుడి చేతిలో మొక్కజొన్న పొత్తు ఉంటే.. కొత్త విగ్రహానికి మాత్రం ఎడమ చేతిలో ఉంది.



# తెలంగాణ అన్‌స్టాపబుల్

**( మొదటిపేజీ తరువాయి )**

'వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ నిపుణులు హాజరైన ఈ రెండు రోజుల సమ్మిట్‌లో మీరందించే సలహాలు, ఆలోచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం స్వీకరిస్తుంది'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. '1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు మన నాయకులు దేశాన్ని ముందుకు నడిపించడానికి దూరదృష్టితో ఆలోచనలు చేశారు. ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దడానికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి చర్చోపచర్చల అనంతరం ప్రజాస్వామిక, సార్వభౌమ, ప్రజాస్వామిక, లౌకిక, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాజ్యాంగాన్ని రూపొందించారు. దేశ భవిష్యత్తుగా ఒక రోడ్ మ్యాప్ వేయాలని భావించిన మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లతో పాటు రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతోమంది నుంచి మేము ప్రేరణ పొందాం'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.






'2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. దేశ జనాభాలో తెలంగాణ దాదాపు 2.9% కలిగి ఉంది. జాతీయ జీడీపీలో దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి, దేశ జీడీపీలో 10శాతం వాటాను తెలంగాణ అందించే విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'ఈ సందర్భంగా ఒక ఉదాహరణను ప్రస్తావించదలచుకున్నాను. చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ గురించి ఉదహరిస్తా. గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ఇతర ప్రావిన్స్‌కైనా అతిపెద్దది.20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులు సాధించడమే కాకుండా వృద్ధిని సాధించారు'అని చెప్పుకొచ్చారు.

'తెలంగాణలో మేము కూడా ఆ నమూనాను అందిపుచ్చుకోవాలని నిర్ణయించాం. మేం చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందాం. మేమిప్పుడు ఆ దేశాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకోసం తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించాలని, పెట్టుబడులు పెట్టాలని, మాకు మద్దతు ఇవ్వడానికి వారిని ఆహ్వానించాం'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలు కొంత కష్టంగా అనిపించవచ్చు. కానీ వాటిని సాధించగలమన్న విశ్వాసం మాకుంది. ఈ విషయంలో మా బృందానికి చెబుతున్నదేమంటే.. కష్టంగా ఉంటే దాన్ని వెంటనే చేసి చూపిద్దాం. మీరది అసాధ్యమని భావిస్తే మరికొంత గడువిస్తాను. నిన్నటికంటే ఈరోజు నాలో మరింత నమ్మకం పెరిగింది. నిన్నటి రోజున అదొక కల, ఒక ప్రణాళిక. ఇప్పుడు మీరంతా మాకు మద్దతుగా నిలిచారు. దృఢసంకల్పంతో సాగిస్తున్న మా ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం. మీ అందరి మద్దతు, సహకారంతో లక్ష్యాలను సాధించగలం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలతో సాగుతున్న తెలంగాణ రైజింగ్‌కు తిరుగులేదు. ఒక మంచి సంకల్పంతో వేసిన ఈ ముందడుగులో మా లక్ష్యాలను సాధించడానికి మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా'అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మల్లారెడ్డి వేల ఎకరాలు కబ్జా పెట్టిండు

- మల్లారెడ్డిపై కవిత సంచలన ఆరోపణలు చేశారు
- వేల ఎకరాలు కబ్జా చేశారని కవిత ఆరోపించారు
- మేడ్చల్‌లో ప్రజలు బాగుపడింది లేదని విమర్శించారు
- అసలు అభివృద్ధే జరగలేదన్నారు కవిత
- ఎక్కడ చూసినా మౌలిక వసతులు లేవు
- ప్రైవేట్ ఎడ్యుకేషన్ హబ్ గా మారిపోయింది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మాజీ మంత్రి మల్లారెడ్డిపై కవిత సంచలన ఆరోపణలు చేశారు. నేను మేడ్చల్‌లో పూలు అమ్మినా, పాలు అమ్మినా అని చెప్పే మల్లారెడ్డి.. వేల ఎకరాలు కబ్జా చేశారని కవిత ఆరోపించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మల్లారెడ్డి కాలేజీలు, యూనివర్సిటీలు తప్పితే.. ప్రజలు బాగుపడింది లేదని విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలో అసలు అభివృద్ధే జరగలేదన్నారు. "ఇవాళ మేడ్చల్ నియోజకవర్గంలో పర్యటించాము. మేడ్చల్ నియోజకవర్గంలో నేను చాలా అభివృద్ధి చేశానని మాజీమంత్రి మల్లారెడ్డి చెప్పారు. ఆయన ఒక టర్మ్ ఎమ్మెల్యేగా ఉన్నారు, ఒక టర్మ్ ఎంపీగా ఉన్నారు, ఇంకో టర్మ్ మంత్రిగా ఉన్నారు. జవహర్ నగర్ కావొచ్చు, దమ్మాయిగూడ కావొచ్చు అన్ని ఏరియాలు తిరుగుతూ వచ్చాం. ఎక్కడ చూసినా.. మౌలికమైనటువంటి వసతులు తాగునీరు కానీ రోడ్లు కానీ స్కూళ్లు కానీ ఆసుపత్రులు కానీ ఏవీ లేవు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నింటికన్నా దారుణం ఏంటంటే.. ఇంత పెద్ద మేడ్చల్.. దేశంలోనే పెద్ద ఎమ్మెల్యే నియోజకవర్గం అని చెప్పుకునే మేడ్చల్ లో, హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న మేడ్చల్ లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కావొచ్చు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు కావొచ్చు తక్కువగా ఉన్నాయి. మొత్తానికి మొత్తం ప్రైవేట్ పరం అయిపోయింది. ప్రైవేట్ ఎడ్యుకేషన్ హబ్ గా మారిపోయింది. గంజాయికి అడ్డాగా మారిపోయింది మొత్తం మేడ్చల్. తప్పితే అభివృద్ధివైపు అడుగులు వేసింది లేదు. ఇదివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డంప్ యార్డ్ సమస్య కొంతవరకు తీరింది. ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక అది ట్రిబుల్ అయ్యింది. రెండు మూడు గుట్టలయ్యాయి. నేను పాలమ్మినా, నేను పూలమ్మినా అని చెప్పే మల్లా రెడ్డి.. పూలు, పాలు అమ్మడంతో పాటు అనేక ఎకరాల భూమిని కబ్జా చేశారు. రోడ్డు విస్తరణకు అడ్డు పడుతున్నారు. వారి కాలేజీలు, యూనివర్సిటీలు తప్పితే ప్రజలు బాగుపడింది లేదు" అని నిప్పులు చెరిగారు కవిత. కేసీఆర్ దత్తత గ్రామం లక్ష్మాపూర్‌లో భూ సమస్యలు ఇంకా అట్లనే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీంతో రావాల్సినంత రైతు బంధు రాక ఇక్కడి రైతులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లిలోని లక్ష్మాపూర్ గ్రామంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "పర్యటన సందర్భంగా లక్ష్మాపూర్‌గ్రామంలో ఆగిన కేసీఆర్..అక్క నక్ష సరిగ్గా లేదని, దాన్ని సరిచేస్తామని చెప్పారు. ఇలాంటి గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకే ధరణి తీసుకువస్తున్నామని అసెంబ్లీలో కూడా ప్రకటించారు. లక్ష్మాపూర్‌కు శాటిలైట్ సర్వే చేయించి.. ధరణి ద్వారా నక్ష కూడా చేశారు. అయితే, ఈ సర్వేలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఐదెకరాల రైతుకు ఎకరం, రెండు ఎకరాల రైతుకు పావు ఎకరం ఉన్నట్లు ధరణిలో పడింది. పట్టా భూములను సైతం లావణి భూములుగా రికార్డుల్లో రాశారు.

దీంతో రైతులకు ఎప్పుడూ రావాల్సినంత రైతుబంధు రాలేదు. కేసీఆర్ తప్పు చేశారు కాబట్టి సరి చేస్తామని ఇప్పటి సీఎం రేవంత్ చెప్పారు. లక్ష్మాపూర్‌కు వచ్చి ఇక్కడ ఉండి వారికి హామీ ఇచ్చారు. ధరణి గంగలో కలిపి భూమాత తెస్తున్నామని చెప్పారు. ఆయన అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడుస్తున్నా ఏమీ చేయలేదు. లక్ష్మాపూర్‌లో ఉన్న భూసమస్యలన్నీ పరిష్కరించాలి'' అని డిమాండ్ చేశారు. సమస్య తీరే వరకు పోరాటం చేస్తామన్నారు.తాను నడుస్తున్న దారి పూల బాట కాదని.. ముళ్ల బాట అని తెలుసని కవిత అన్నారు. ఎన్ని సవాళ్లు, సమస్యలు ఎదురైనా ప్రజల వెంటే ఉంటానని స్పష్టం చేశారు. "20 ఏండ్లు పని చేసిన పార్టీ నన్ను బయటకు పంపింది. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు జాగృతి జనంబాటలో మీ మధ్యకు వచ్చా'' అని అన్నారు. ఒక సోదరిగా వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు.



# బాస్కెట్ బాల్ మహారాణులు






**మహబూబాబాద్, విశాలభారతి:**

జిల్లా గార్ల మండలంలో డిసెంబర్ 5 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు నిర్మల హైస్కూల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలలో బాలికల టీమ్ ఫైనల్ విజేతగా నిలిచి కప్ ను కైవసం చేసుకొన్నది . రంగారెడ్డి జిల్లా నానక్రాంగుడలో గల శ్రీరామ్ యూనివర్సల్ స్కూల్ నుండి ప్రాతినిధ్యం వహించిన టీమ్ కెప్టెన్ లక్ష్య రెడ్డి మందడి అత్యంత ప్రతిభ కనపరచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేతలకు నిర్మల హైస్కూల్ కరెస్పాండెంట్ ట్రోఫీని ప్రధానం చేశారు. మహిళల బాస్కెట్‌బాల్ చరిత్ర 1892లో స్మిత్ కాలేజీలో సెండా బెరెన్సన్ ద్వారా ప్రారంభమైంది, ఆమె విద్యార్థుల శారీరక ఆరోగ్యం కోసం ఈ ఆటను ప్రవేశపెట్టింది, ఇది పురుషుల ఆట పుట్టిన కొద్దికాలానికే మొదలైంది, కాలక్రమేణా మహిళా బాస్కెట్‌బాల్ నియమాలలో మార్పులు వచ్చాయి, షాట్ క్లాక్ ప్రవేశం మరియు బంతి పరిమాణంలో సర్దుబాట్లు జరిగాయి, ఇది డబ్ల్యూఎన్‌బీఏ వంటి ప్రొఫెషనల్ లీగ్‌ల ఏర్పాటుకు దారితీసింది.





# ప్రజల ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధిని సాధిస్తా

**బిఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్**

**చౌటుప్పల్, విశాలభారతి:**



ప్రజలు ఆశీర్వదించి సర్పంచుగా గెలిపిస్తే తూప్రాన్ పేట గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తూప్రాన్ పేట బిఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్ అన్నారు.సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉద్యోగాలు లేక ఎంతోమంది నిరుద్యోగులుగా ఉన్నారని వారిని స్థానిక పరిశ్రమలలో పరిశ్రమ యజమాన్యంతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. గ్రామంలో ఎక్కడైతే సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి నోచుకోలేదో అక్కడ అట్టి నిర్మాణాలు చేపడతానని తెలిపారు.ముఖ్యంగా గ్రామంలో మహిళా సంఘ భవనాలు అసంపూర్ణంగా ఉన్నాయని వాటిని పూర్తి నిర్మాణం చేపట్టేలా చూస్తానని తెలిపారు. గ్రామంలో జాతీయ రహదారికి ఇరుపక్కల గ్రామం ఉండడంతో ఒకపక్క వాహనదారులకు మరోపక్క పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలకు అది నిలయంగా మారిందని,అట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.చుట్టూ పరిశ్రమలు ఉన్న ఇప్పటి వరకు గ్రామానికి సి ఎస్ ఆర్ నిధులు వస్తున్నాయో రావటం లేదో గ్రామ ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు.కచ్చితంగా సి ఎస్ ఆర్ నిధులను గ్రామానికి తీసుకువచ్చి వాటి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.గ్రామంలో ఎక్కడ ఉన్న సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు.ఆనాటి నుండి పాలకులు గ్రామ ప్రజల ఓట్లను దండుకుంటున్నారే తప్ప ఎవరు కూడా గ్రామ సమస్యలు తీర్చలేక పోవడం విశేషం అన్నారు.సమస్యలు తీరాలంటే ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకుడు ఈ గ్రామం ప్రజలు కోరుకుంటున్నారని,వారు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా,రాష్ట్రంలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారనే నమ్మకం కచ్చితంగా ఉందని అన్నారు. వారు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# ఎన్నికల వ్యయాన్ని పారదర్శకంగా చర్యలు తీసుకోవాలి

**జిల్లా నోడల్ అధికారి ఏ శ్రీనివాస్**

**పాల్వంచ, విశాలభారతి:**



గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికల వ్యయాన్ని పూర్తిస్థాయి పారదర్శకంగా చేయాలని,ఎటువంటి వ్యత్యాసం వచ్చిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల ఎక్స్పెడిచర్ వ్యయాల జిల్లా నోడల్ అధికారి ఏ శ్రీనివాస్ సూచించారు.సర్పంచ్,వార్డు మెంబర్లుగా పోటీ చేసిన అభ్యర్థులకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా పాటించాలని, ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్కలు రాయాలని సూచించారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ 2 అధికారులకు ఎన్నికల వ్యయం, (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ప్రవర్తన నియమావళి పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ఏ విధంగా పెడుతున్నారు అనేది నిశితంగా పరిశీలించాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారిని జడ్పీ సీఈవో నాగలక్ష్మి సూచించారు.అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్స్పెడిచర్ అధికారి కే శ్రీదేవి, ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, తహసిల్దార్ ధార ప్రసాద్, ఎస్సై సురేష్, మాస్టర్ శిక్షకులు రమేష్, పార్థసారథి తదితరులు పాల్గొనడం జరిగింది.



# తగ్గని మెరుపులు.. కియారా అద్వానీ

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మల్లో ఒకరు కియారా అద్వానీ. భరత్ అనే నేను, వినయ విధేయ రామ సినిమాలతో టాలీవుడ్‌లో మెరిసింది. హిందీలో వన్ ఆఫ్ ది లీడింగ్ భామల్లో ఒకరిగా కొనసాగుతున్న ఈ ముద్దుగుమ్మ తన కోస్టార్, బాలీవుడ్ యాక్టర్ సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కియారా-సిద్దార్థ్ కపుల్ ఈ ఏడాది జులై 15న పండంటి కూతురుకు స్వాగతం పలికారు.ప్రెగ్నెన్సీ, డెలివరీ కారణంగా చాలా కాలంగా మేకప్ వేసుకోని ఈ బ్యూటీ మళ్లీ కెమెరా ముందు ప్రత్యక్షమైంది. కియారా అద్వానీ ఆఫ్ షోల్డర్ షర్ట్, షార్ట్‌స్‌లో షూటింగ్ లొకేషన్‌కు వచ్చింది. పొట్టి డ్రెస్‌లో హొయలు పోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ప్రస్తుతం కియారా అద్వానీ కన్నడ, ఇంగ్లీష్ బైలింగ్వువల్ డ్రామా టాక్సిక్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కియారా అద్వానీ కూతురు పుట్టిన తర్వాత కూడా మునుపటిలా మెస్మరైజింగ్ లుక్‌లో కనిపిస్తున్న స్టిల్స్, విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.